

fka CHILDREN'S SERVICES INC

# తొలి బాల్యపు సెట్టింగులలో ఆట ద్వారా నేర్చుకోవడం

TELUGU

## ఆట అంటే ఏమిటి?

అర్థవంతమైన ఆట ఆధారిత అనుభవాలలో నిమగ్నమైనప్పుడు పిల్లలు నేర్చుకుంటూ, అభివృద్ధి చెందుతారని ప్రపంచవ్యాప్త అధ్యయనాలు చెబుతున్నాయి.

*"చిన్నారుల మేధో, భౌతిక, సాంఘిక మరియు సృజనాత్మక శక్తుల విస్తృత శ్రేణిని ఏకీకృతం చేసి, ప్రేరేపించడానికి ఆట అత్యవసరమైనది. పిల్లలతో పంచుకొనే సుస్థిరమైన పరస్పర చర్యలకు మద్దతు ఇవ్వడానికి ప్రభావంతమైన తొలి బాల్యపు అభ్యాసాలు ఏకీకృత బోధన మరియు అధ్యయన దృక్పథాలను ఉపయోగిస్తాయి. ఆట మరియు ఇతర అవకాశాల ద్వారా పిల్లలు వారు ప్రతి రోజు ఎదుర్కొనే సాంఘిక మరియు ప్రాకృతిక ప్రపంచం, ప్రజలు, స్థలాలు, వస్తువులు మరియు అనుభవాల గురించి తెలుసుకోవడం మరియు భావనలను నిర్మించుకోవడాన్ని నేర్చుకుంటారు."*

- VEYLDF, 2016, pg. 14

మీ చిన్నారికి ఆట సహజంగా వస్తుంది మరియు అది వారు నేర్చుకోవడం మరియు అభివృద్ధిలో ఒక ముఖ్యమైన భాగంగా ఉంటుంది. మీ చిన్నారి వారి ప్రపంచం గురించి తెలుసుకోవడం మరియు ఒక బలమైన గుర్తింపు ఎరుకని అభివృద్ధి చేసుకోవడానికి ఆట సహాయపడుతుంది. ఆట ద్వారా మీ చిన్నారి ఊహించడం, నటించడం, సృష్టించడం, అన్వేషించడం, పరిశోధించడం, వ్యక్తీకరించడం, ప్రశ్నించడం, సంభాషించడం, వినడం, ఆలోచించడం, భావించడం, స్పర్శ మరియు వాసన చూడడం చేయగలగుతాడు. ఆటలో బేరసారాలు, సమస్య పరిష్కారం, అపాయాలను ఎదుర్కోవడం, కొత్తవి ప్రయత్నించడం, మరియు ఏవైనా ఎలా పని చేస్తాయో చూడడం ఇమిడి ఉంటాయి. మీ చిన్నారి వారి గురించి, మరియు ఇతరుల గురించి నేర్చుకుంటారు, ఆట నియమాలను నేర్చుకుంటారు, స్నేహితుల్ని చేసుకుంటారు, బోధకులు మరియు ఇతర చిన్నారులతో పాటు వారి చుట్టూ ఉండే ప్రజలను విశ్వసించడం మరియు బంధాలను వృద్ధి చేసుకుంటారు.

చిన్నారులు కొన్నిసార్లు ఒంటరిగా ఆడుకుంటారు, ఒకరు లేదా ఇద్దరు చిన్నారులతో ఆడుకుంటారు మరియు చిన్న లేదా పెద్ద బృందాల చిన్నారులతో ఆడుకుంటారు. ఆట చురుకుగా లేదా మందకొడిగా, సందడిగా లేదా నిశ్శబ్దంగా ఉండవచ్చును.

*"హద్దులు లేని సమృద్ధమైన వివిధ వస్తువులు మరియు వనరులను ఉపయోగిస్తూ చిన్నారులు అన్వేషించడానికి, పరిశోధించడానికి, మరియు ఆవిష్కరించడానికి అంతరాయం లేని ఆట వ్యవధులు సమయాన్ని ఇస్తాయి."*

- VEYLDF, 2016, pg. 21

## ఆట ద్వారా నేర్చుకోవడం

ఈ సేవకు హాజరయ్యే ప్రతి చిన్నారి అవసరాలు మరియు వ్యక్తిగత ఆసక్తులకు సరిపడా ఒక కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు మరియు బోధకులు తయారు చేస్తారు. ఎక్కడైతే చిన్నారులు స్వేచ్ఛగా ఇండోర్ మరియు అవుట్‌డోర్ స్థలాల మధ్య తిరుగాడుతారో అలాంటి బహిరంగ అభ్యాసన వాతావరణంలో విస్తృతశ్రేణి ఆట ఆధారిత అనుభవాలను అందించడం ద్వారా వారు ఇది చేస్తారు.

అక్కడ సంగీతం, కథలు మరియు చర్చలు వంటి కొన్ని ఆదేశిక నియత కార్యక్రమాలు ఉంటాయి. రోజులో అత్యధిక భాగం, చిన్నారులు ఎక్కడ ఆడాలి, ఎవరితో ఆడాలి,  ఒక నిర్దిష్ట ఆట కార్యకలాపంలో వారు ఎంత సమయం వెచ్చించాలి వంటి వాటి గురించి వారికి వారుగా నిర్ణయాలు తీసుకుంటారు. చిన్నారులకు సహాయం అవసరమైనప్పుడు బోధకులు మద్దతు మరియు మార్గదర్శకత్వాన్ని అందిస్తారు.

చిన్నారులు వారి ప్రపంచంలో మరియు వారు కలుసుకొనే ప్రజలలో ఆసక్తి మరియు జిజ్ఞాస, ఉత్సుకతతో ఉండడానికి, నేర్చుకోవడాన్ని ప్రేమించడాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మద్దతు ఇవ్వడానికి బోధకులు భిన్నమైన బోధనా వ్యూహాలను ఉపయోగిస్తారు. వారు ఆటను నిర్దేశించవచ్చు, ఆటకు నాయకత్వం వహించవచ్చు, లేదా స్వీయ నిర్దేశక ఆటలో చిన్నారులను పరిశీలించవచ్చును.

## ఆట సమయంలో చిన్నారులు ఏమి నేర్చుకుంటారా?

సాంఘిక నైపుణ్యాలు మరియు సంఖ్యాజ్ఞానం, అక్షరాస్యత, భాష మరియు పదాలను అభివృద్ధి చేసుకోవడం మరియు ఆచరించడం, మాట్లాడడం మరియు ప్రశ్నించే అవకాశాలను ఆట చిన్నారులకు అందిస్తుంది. ఆట ద్వారా, చిన్నారులు ఇతరులతో ఎలా సంభాషించాలి మరియు సంబంధం కలిగి ఉండాలన్నది నేర్చుకుంటారు.

చిన్నారులు వారు పరిశీలించిన దానితో ప్రవర్తించడానికి వారి ఊహను ఉపయోగిస్తారు, ఉదాహరణకు;

- భోజనం చేస్తున్నట్లుగా నటించడం
- బుజ్జాయి పట్ల శ్రద్ధ వహించడం
- అగ్నిమాపక సిబ్బందిగా, ఒక వైద్యుడిగా, ఒక దుకాణదారుడిగా ఉండడం.

ఇది చిన్నారులకు వారి ప్రపంచం మరియు వారి సమూహం గురించి తెలుసుకోవడాన్ని మరియు అర్థం చేసుకోవడాన్ని నేర్పిస్తుంది.

*''అంతర్జాతీయ సమూహాలకు సంబంధించిన భావనతో కలిపి భిన్నమైన ఆస్థిత్వాలు మరియు  దృక్కోణాలను అన్వేషించడానికి నాటకీయ ఆట కీలకమైనది. భిన్న దృక్పథాలను గౌరవించడానికి, మరియు వ్యక్తులు మరియు బృందాల మధ్య పోలికలు మరియు తేడాలను మదింపు చేయడానికి చిన్నారులకు మద్దతు ఇవ్వాలి.''*

- VEYLDF, 2016, pg. 18

మీ చిన్నారి ఆటలో నిమగ్నమైనప్పుడు, ఇతరులకు ఆమోదయోగ్యమైన ప్రవర్తనలను నేర్చుకోవడానికి వారికి సహాయపడే నియమాలను వారు చర్చిస్తారు. ఉదాహరణకు,  ఊయల కోసం వారి వంతు కోసం వేచి ఉన్నప్పుడు చిన్నారులు నియమాలను వృద్ధి చేయవచ్చును. నియమాలను చేయడంలో చిన్నారులు నిమగ్నమయ్యేలా అనుమతిస్తే అది ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండడానికి, పరికరాలు పట్ల శ్రద్ధ మరియు కుటుంబాలకు మద్దతు మరియు వాటాకి సహాయపడుతుంది మరియు వారి ఆలోచన మరియు సమస్య పరిష్కరించే నైపుణ్యాలకు సహాయపడుతుంది, మరియు వారి సంఖ్యా జ్ఞానం మరియు అక్షరాస్యత నైపుణ్యాలతో పాటు వారి సాంఘిక నైపుణ్యాలు మరియు వారి సంభాషణ అభివృద్ధికి మద్దతిస్తుంది.

వారి ఆటలో, చిన్నారులు వారికి ఉన్న జ్ఞానం మరియు భావనలపై ఆధారపడి కొత్త మరియు ఆసక్తికర మార్గాలలో నిర్మిస్తారు.

నైపుణ్యాలను అమలుపరుస్తూ మరియు నేర్చుకుంటూ, అపాయాలను ఎదుర్కొంటూ చిన్నారులు పదే పదే కొన్ని కార్యకలాపాలను పునరావృతం చేయవచ్చు, ఇలాంటివి;

- వారికి వారే ఎత్తైన స్థలాలకు ఎగబాకడం
- జిగ్-సా పజిల్‌లో నేర్పరితనం సాధించడం
- వారి సొంత దుస్తులు లేదా కళాత్మక వస్త్రాలను ధరించడం
- సన్నటి దూలంపై పడకుండా నడవడం
- వారికి వారే కత్తెరను ఉపయోగించడం
- ఒంటికాలిపై దుమకడం
- ఊయలలో వారికి వారే ఊపుకోవడం

పెద్దవి మరియు చిన్నవి అయిన ఇలా సాధించినవి చిన్నారులకు, వారి కుటుంబాలకు మరియు వారు నేర్చుకోవడానికి మద్దతిచ్చే బోధకులకు ప్రేరకంగా ఉంటాయి.

ఆట చిన్నారులకు ఇచ్చే అవకాశాలు; ఉత్సవం చేసుకోవడం, సాధించడం, తప్పులు చేయడం, ఆచరించడం, కొత్త సమాచారం లేదా నైపుణ్యాలను పరీక్షించడం, అభిప్రాయాలను ఏర్పాటు చేసుకోవడం మరియు కొత్త నైపుణ్యాలు మరియు జ్ఞానంపై పట్టు సాధించడం.

మీ చిన్నారి ఎలా నేర్చుకుంటాడన్నదే ఆట.

**రెఫరెన్సులు**

Department of Education and Training, 2016. *Victorian Early Years Learning and Development Framework.*